క్లుప్తంగా

ఆర్యవైశ్య విద్యార్థులకు సన్మానం



సిరిసిల్లటౌన్: జిల్లాలోని 13 మండలాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబర్చిన ఆర్యవైశ్య విద్యార్థులకు మంగళవారం జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి జిల్లా విద్యా కమిటీ చైర్మన్ బచ్చు అశోక్ అధ్యక్షత వహించారు. మైసూర్ దత్తపీఠం నుంచి భగవద్గీతలో గోల్డ్ మెడల్ సాధించినవారిని గౌరవ అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్ సన్మానించారు. జిల్లాలోని గొల్లపల్లికి చెందిన రాచర్ల ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఐత వెంకటేశం, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి బుస్స సౌమ్య, వెంకటేశం, పబ్బ నాగరాజు, గుండా చిన్నా మల్లేశం, బుస్సా బుచ్చిబాబు, సిద్ధంశెట్టి వేణు, సిద్ధంశెట్టి శ్రీనివాస్, వంగల మహేశ్, విద్యా కమిటీ సభ్యులు ఎల్లంకి వెంకటేశం, సిద్ధంశెట్టి శ్రీనివాస్, పప్పుల శ్రీనివాస్, అల్లంకి రాజ్‌కుమార్, గంప రాజేందర్, గంప లక్ష్మీనారాయణ, కోటగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరు మానేరువాగుపై మిడ్‌మానేరు ప్రాజెక్టు వద్ద బీఆర్‌ఎస్ మండల నాయకులు రైతులతో కలిసి మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సిద్ధం వేణు మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి, వెంకటేశం, కేవీఎస్.రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

గంభీరావుపేట: సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని, సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని గోరింటాల గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రియదర్శిని, సంధ్యారాణి, విజయ్, ప్రశాంతి, మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్, ఏఈవోలు సాయితేజ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు

వీర్నపల్లి: మండలంలోని రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి కొత్తపల్లి జయ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంనిర్వహించారు. మార్కెట్ కమిటీ మండల చైర్మన్ లకావత్ రాములు, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ హాజరై మాట్లాడారు.

దరఖాస్తులు ఆహ్వానం

బోయినపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ బైపీసీ, ఎంఎల్‌టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) ఇంగ్లిష్ మీడియం కోర్సుల్లో బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ఎస్‌వో లింగవ్వ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతో పాటు, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 11న సాయంత్రం 4 గంటల్లోపు మండలకేంద్రంలోని కేజీబీవీ, కళాశాలలో దరఖాస్తులు అందించాలన్నారు.

గోశాలకు గడ్డి వితరణ

చందుర్తి: మండలంలోని లింగంపేటకు చెందిన జలగం ముకుందరావు వేములవాడ పట్టణం తిప్పాపూర్ రాజన్న గోశాలకు గడ్డిని అందజేశారు. గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రావు, దొంతివేని రామరావు, బోడపట్ల జలేందర్, ఈగ రవి, కాదాసు మల్లేశం సహకారంతో పచ్చిగడ్డిని కోసి ట్రాక్టర్‌లో వేములవాడ గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా రైతులను గోశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మున్నూరుకాపు పటేల్ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్నాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా వడ్నాల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బాద పర్శరాములు, అల్లం దేవయ్య, కోశాధికారిగా కట్కం బాలు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి రామస్వామి, ఎల్లం, సలువాల పెద్ద రాజు, శంకర్, న్యాలకంటి దేవేందర్, మీసం నరేశ్, సాన యాదగిరి, నర్సయ్య, శ్రీని వాస్, బాద రాజు, కృష్ణ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా నర్సయ్య, తోట ఆగయ్య, నంది కిషన్‌లు వ్యవహరించనున్నారు.

- జీపీలదే సంరక్షణ బాధ్యత
- ప్రయాణికులకు ఆహ్లాదం పంచుతున్న చెట్లు
- తొలగించే వారిపై క్రిమినల్ కేసులు

ఆహ్లాదం.. పచ్చదనం



పోతిరెడ్డిపల్లిలో రోడ్డుకిరువైపులా పచ్చదనంగా చెట్లు



పదిరలో ఆహ్లాదం పంచుతున్న చెట్లు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ప్రధాన రహదారుల వెంట హరితహారంలో భాగంగా ఏడు దఫాల్లో నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగి పచ్చని తోరణాలుగా తయారయ్యాయి. నిత్యం రహదారుల వెంట ప్రయాణికులకు ఆహ్లాదం పంచుతున్నాయి. ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 11 రహదారుల్లోని 50 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో సుమారు 15,750 మొక్కలు పది ఫీట్లకు పైగా ఏపుగా చెట్లు పెరిగాయి. అంతకు తక్కువ ఎత్తులో ఉన్న 5వేల మొక్కలకు రక్షణగా అధికారులు ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. రహదారుల వెంట ఉన్న మొక్కలను రక్షించి మహా వృక్షాలుగా తయారు చేయాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మొక్కల సంరక్షణ

హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను అధికారులు, నిర్వాహకులు సంరక్షిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది నిత్యం ఉదయం, సాయంత్రం ట్యాంకర్ల ద్వారా నీటిని పడుతున్నారు. ప్రధాన రహదారుల మధ్యలో డివైడర్లపై నాటిన మొక్కలతో రాత్రిపూట లైట్ల వెలుగులు కళ్లకు కొట్టకుండా ప్రమాదాల నివారణకు చెట్లు దోహదపడుతున్నాయి. మండలవ్యాప్తంగా ప్రధాన రహదారుల వెంట చెట్లు చల్లదనంతో పాటు ఆహ్లాదం పంచుతున్నాయి.

చెట్లు నరికితే కేసులే

రోడ్ల వెంట పెరిగిన చెట్లను ఎవరైనా నరికివేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, జరిమానాలు విధిస్తున్నారు. ఒక్క ఎల్లారెడ్డిపేట మండలంలోనే చెట్లు నరికిన 16మందికి జరిమానాలు విధించారు. ఎవరైనా నరికితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఆహ్లాదాన్ని పంచుతున్నాయి



ప్రధాన రహదారుల వెంట నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా తయారై ఆహ్లాదం పంచుతున్నాయి. రాత్రిపూట ప్రధాన రోడ్లవెంట మధ్యలో ఉన్న డివైడర్లపై నాటిన మొక్కలతో లైట్ల వెలుగులు కళ్లకు కొట్టకుండా ప్రమాదాల నివారణకు దోహదపడుతున్నాయి. ఐదేళ్లలో వృక్షాలుగా మారాయి.

– న్యాలకంటి దేవేందర్, ఎల్లారెడ్డిపేట

పచ్చదనంగా పల్లెలు



ఐదేళ్ల క్రితం రోడ్డు కిరువైపులా ఎలాంటి మొక్కలు, చెట్లు లేక రోడ్లు బోసిపోయి ఉండేవి. మండుటెండలో రోడ్ల వెంట సేదదీరే అవకాశం ఉండేది కాదు. ఐదేళ్లలోనే పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు గ్రామాల రహదారులు పచ్చదనంతో కనిపిస్తూ..ఆహ్లాదం కలిగిస్తున్నాయి.

– మోతే మధుసూదన్‌రెడ్డి, నారాయణపూర్

నిత్యం పర్యవేక్షణ



జిల్లా కేంద్రానికి అనుసంధానంగా ఉన్న రోడ్లను గుర్తించి మొక్కలు నాటాం. హరితహారంలో ఏడు దఫాలుగా నాటిన మొక్కలు ఐదేళ్లలో వృక్షాలుగా మారాయి. నాటిన మొక్కలను నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలించాం. సమన్వయంతో పని చేయడంతోనే నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి.

– కొమురయ్య, ఏపీవో, ఎల్లారెడ్డిపేట

భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

ముస్తాబాద్: భూభారతితో భూసమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ సురేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని చీకోడు, తెర్లుమద్దిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై దరఖాస్తులను సమర్పించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అపర్ణ, ఆర్‌ఐలు సుమలత, రఘు, ప్యాక్స్ డైరెక్టర్ కొండల్‌రెడ్డి, కొప్పు రమేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ జయంత్‌కుమార్ తెలిపారు. 42 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌ఐ దినేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: బస్వాపూర్ రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ఇల్లంతకుంట: పెద్ద లింగాపూర్, పొత్తూరులో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ ఎంఏ ఫరూక్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్‌ఐలు శశి, సంతోష్, వీఆర్వో సింగారెడ్డి, పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: రైతులకు అందిస్తున్న కర్షకమిత్ర రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు అన్నారు. కొలనూర్ సింగిల్‌విండో పరిధిలోని ఎరవెల్లి ఆనందంకు రూ.5లక్షలు, ఆసరి తిరుపతికి రూ.4లక్షలు, బొద్దుల మల్లయ్యకు రూ.5లక్షలు, జవ్వాజి శేఖర్‌కు రూ.4లక్షలు, కచ్చకాయల సత్యకు రూ.5లక్షలు, మొండయ్యకు రూ.6 లక్షలు, రాజమల్లయ్యకు రూ.5లక్షల చొప్పున రుణాలు అందజేశారు. దీర్ఘకాలిక రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశవేని మహేశ్, డైరెక్టర్లు గోపాడి జ్యోతి, కాసారపు శ్రీనివాస్, జలగం సాయి కిరణ్, జవ్వాజి దేవయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.



రుణాలు అందిస్తున్న చైర్మన్ రాంమోహన్‌రావు

నూతన కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లికి చెందిన మల్లికార్జున యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముద్దాల పర్శరాం, ఉపాధ్యక్షుడిగా బండి కృష్ణబాబు, ప్రధాన కార్యదర్శిగా అమరగొండ ప్రశాంత్, కోశాధికారిగా పెంటల అభిశాంత్, కార్యదర్శులుగా గుంటి అజయ్, ఒగ్గ దేవయ్య, సలహాదారులుగా అమరగొండ కృష్ణప్రసాద్, ఒగ్గు కనకయ్య, మాసురు మహేశ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో నాయీ బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడిగా ఓరుగంటి శంకర్ ఎన్నికయ్యారు. మంగళవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా అభిషేక్, కోశాధికారిగా రాజు ఎన్నికయ్యారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బోయినపల్లి: నర్సింగాపూర్, విలాసాగర్ శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. తనిఖీల్లో ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమానులు పరారీలో ఉండగా, డ్రైవర్లపై కేసులు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

వ్యక్తి రిమాండ్

ఎల్లారెడ్డిపేట: వెంకటపూర్ శివారు మానేరువాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఓవ్యక్తిని పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ..వెంకటాపూర్‌కు చెందిన కంకణాల సుధాకర్ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. డ్రైవర్ సుధాకర్‌నురిమాండ్‌కు తరలించామన్నారు.

మమ్మల్ని ఆదుకోండి

వేములవాడ: రాష్ట్ర దేవాదాయశాఖ చేపట్టిన బదిలీలతో తామంతా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంగళవారం ఆలయ ఉద్యోగులు గోడు వెల్లబోసుకున్నారు. గతేడాది రాజన్న ఆలయం నుంచి యాదగిరిగుట్ట, కొండగట్టు తదితర ఆలయాలకు బదిలీలు జరిగాయని, అయితే ఆరోగ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్న వారిని, ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న ఉద్యోగులపట్ల మానవీయ కోణంలో వెసులుబాటు కల్పించేలా ప్రభుత్వపరంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను విన్న విప్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వపరంగా తనవంతు సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

● బస్‌పాస్ చార్జీలు తగ్గించాలి

సిరిసిల్లటౌన్: పెంచిన స్టూడెంట్ బస్‌పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల సాధనకు మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్‌పాస్ చార్జీలను 20శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్, కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, గర్ల్స్ కన్వీనర్ సంజన, కమిటీ సభ్యులు సాయి, భరత్, శివ, నాయకులు జస్వంత్, అఖిల్, అక్షయ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

● 'ఆది'కి మంత్రి పదవి ఇవ్వాలి

గంభీరావుపేట: ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్‌కు ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని మండల మున్నూరుకాపు సంఘం నాయకులు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గంలో మున్నూరు కాపు సామాజికవర్గానికి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు గంట అశోక్, సిరిపురం రవి, బోయన్నగారి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, పల్లె బాలయ్య, గంధ్యాడపు రమేశ్, శ్రీనివాస్, రాజు, అద్వయ్య, రాంచంద్రం, తిరుపతి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

● ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రంజిత్



రంజిత్

సిరిసిల్లటౌన్: కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన అంగురి రంజిత్‌ను రిపబ్లికన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు రాజస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ, పదేళ్లుగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

● చికిత్స పొందుతూ మహిళ మృతి

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్‌కు చెందిన మహిమల రాజవ్వ (51) చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈనెల 1న ఇంట్లో జారిపడి కోమాలోకి వెళ్లింది. కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. భర్త రామచంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ పేర్కొన్నారు.

గుండెపోటుతో బీజేపీ కార్యకర్త..

ముస్తాబాద్: మండలంలోని చీకోడుకు చెందిన గున్నాల రమేశ్‌గౌడ్ (35)అనే బీజేపీ కార్యకర్త గుండెపోటుతో మృతిచెందాడు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ గ్రామానికి చేరుకొని రమేశ్ మృతదేహంపై బీజేపీ జెండాను కప్పి, నివాళులు అర్పించారు.

● ఎమ్మెల్యేకు వినతి

బోయినపల్లి: బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో లో లెవల్ కల్వర్టు స్థానంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ సంబ లక్ష్మీరాజం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కాగా బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు వేయాలని ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినట్లు లక్ష్మీరాజం తెలిపారు.

● తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు

వేములవాడరూరల్: తన భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, కొన్ని నెలలుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని వేములవాడ మండలం వట్టెంలకు చెందిన మంద నారాయణ వాపోయాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేనంబర్ 73ఈ లోని 6గుంటల భూమిలో తన వాటాకింద వచ్చే గుంటన్నర భూమిని కొందరు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. దీనిపై గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారులకు విన్నవించారు. ఫిర్యాదును తహసీల్దార్ కార్యాలయంలోనే ఇవ్వాలని వారు సూచించడంతో దీంతో చేసేదేమీలేక వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

● చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

ఇల్లంతకుంట: చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఉమారాణి అన్నారు. వల్లంపట్ల, కందికట్కూర్ అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట –అంగన్‌వాడీ బాట నిర్వహించారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ శివారులోని ఎల్లమ్మ ఆలయ తాటి వనానికి వెళ్లే రోడ్డులో మానేరు కెనాల్ మీదుగా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. పంట పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు, హార్వేస్టర్ల డ్రైవర్లు విద్యుత్ తీగల వద్ద ఇబ్బంది పడుతున్నారు. రైతులు వేలాడుతున్న తీగలను చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే విద్యుత్ తీగలు సరిచేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
చంద్రమౌళి, డీఈఈ, సెల్‌నెంబర్: 9440811402

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సర్కారు బడుల్లోనే సకల వసతులు



వేములవాడ: బడిబాటలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు



చందుర్తి : ఎన్గల్‌లో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు

వేములవాడ: సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యతోపాటు సకల వసతులు కల్పిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీలో బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని బడిబాట నిర్వహించారు. డాక్టర్ ప్రభాకర్, ఫార్మసిస్ట్ దివ్య, వైద్యబృందం, ఉపాధ్యాయుడు దుర్శేటి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంతో పాటు కొత్తపల్లి, గోరింటాల, మల్లారెడ్డిపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

చందుర్తి: ఎన్గల్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు.

రుద్రంగి: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సమ్మిరెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలో జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. ఇల్లంతకుంట హైస్కూల్ ఉపాధ్యాయులు పలు గ్రామాల్లో విద్యార్థుల వివరాలను నమోదు చేసుకున్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో బడిబాట నిర్వహించినట్లు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మల్కాపూర్, బూర్గుపల్లిలో బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు అమిరిశెట్టి భూంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్లలో ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్, వీర్నపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేశ్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు.గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్లకల్చరల్/ బోయినపల్లి /తంగళ్లపల్లి: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను మంగళవారం కోర్టు ప్రాంగణంలో కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల అశ్విని మాట్లాడారు. బోయినపల్లి, తంగళ్లపల్లి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమార్చన



సిరిసిల్లకల్చరల్: శ్రీ లలిత సేవా ట్రస్టు తొలి వార్షికోత్సవ సంబరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాశీ పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య సుదర్శన్ ఆశ్రమం స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం గురుస్వామి రావ విద్యాసాగర్, సుకన్య దంపతుల పర్యవేక్షణలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో అమ్మవారి అనుగ్రహాన్ని కాంక్షిస్తూ సుమారు 600 మంది శ్రీలలితా సహస్రనామ కుంకుమపూజలు ఆచరించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వనాథుల రమేశ్, అధ్యక్షురాలు అడ్డగట్ల లక్ష్మి, కోశాధికారి విశ్వనాథుల కిషన్, డైరెక్టర్ ఏలేటి విజయ, కొట్టె ప్రేమలత, నునావత్ శాంత, బోయిని ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

వేములవాడరూరల్: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని రూరల్ ఎస్సై అంజయ్య అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు రసీదు తీసుకోవాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లయితేపోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.